క్లుప్తంగా

పబ్లిక్ టాయిలెట్లను వినియోగించుకోండి

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



జగ్గయ్యపేట అర్బన్: స్థానిక చెరువు బజారు రోడ్డులోని మినీ బైపాస్ రోడ్డు కూడలిలో స్వచ్ఛ జగ్గయ్యపేటలో భాగంగా నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని స్వచ్ఛ జగ్గయ్యపేటగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దానిలో భాగంగా టాయిలెట్స్‌ను నిర్మించామని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా ఫిరోజ్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పాకలపాటి సుందరమ్మ, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

స్థానిక 6వ వార్డులో సుమారు రూ 15 లక్షల వ్యయ అంచనాతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు 2, 5, 6 వార్డులను అనుసంధానం చేస్తుందని చైర్మన్ తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, కౌన్సిలర్లు పందుల రోశయ్య, వట్టెం మనోహర్, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాబు, కమిషనర్ శివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు



నందిగామ: మహాశివరాత్రి కల్యాణ మహోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు డీసీపీ మేరీ ప్రశాంతి సూచించారు. మండలంలోని దాములూరు కూడలి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా కల్యాణోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏసీపీ నాగేశ్వరరెడ్డితో కలిసి డీసీపీ మంగళవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులకు పలు సూచనలు చేశారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. తిరునాళ్ల మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు, ఎస్‌హెచ్‌ఓ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం



తిరుమలగిరి(జగ్గయ్యపేట): గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి భక్తుడు రూ. 50,116లను విరాళంగా అందించినట్లు ఏసీ దాసరి శ్రీరామవరప్రసాదరావు మంగళవారం తెలిపారు. ఖమ్మానికి చెందిన జమ్ముల ప్రవీణ్‌రెడ్డి దంపతులు ఈ విరాళాన్ని అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, ప్రధానార్చకుడు తిరునగరి రామకృష్ణమాచార్యులు, స్పింది, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మూలపాడు(ఇబ్రహీంపట్నం): మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ పి.శ్రీనివాసరావు అన్నారు. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ పాఠశాలలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. గ్రామ సర్పంచ్ చింతల భూలక్ష్మి, జోనల్ కోఆర్డినేటర్‌లు ప్రియాంక, శ్రీవల్లీ, హెచ్‌ఎం కేఎస్ జే.లక్ష్మి పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు

ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

పరిటాల(కంచికచర్ల): గత మూడున్నరేళ్లుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు అర్హతే ప్రామాణికంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయటంతో అన్ని వర్గాల ప్రజలు తమ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదిస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. మండలంలోని పరిటాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం ఉదయం, సాయంత్రం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

హామీలన్నీ నెరవేర్చుతున్న ఏకైక ప్రభుత్వం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాంకేతిక సమస్యలతో అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే పథకాలు మంజూరవుతాయన్నారు. ప్రజలకు మంచి చేయబట్టే ప్రజల్లోకి వెళ్తున్నామని, గత పాలకులు చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్ అర్హతే ప్రామాణికంగా కుల మతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ అందజేస్తున్నామని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమన్నారు. గ్రామ సచివాలయం ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

రూ.26 లక్షలతో రోడ్ల నిర్మాణం

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను కలిపే రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే అన్నారు. పరిటాల – గని ఆత్కూరు గ్రామానికి వెళ్లే ఆర్ అండ్‌బీ రోడ్డు శిథిలావస్థ దశలో ఉందని, రోడ్డు నిర్మాణ పనులకు రూ.26 లక్షల నిధులు మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ డీఈఈని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ యద్దనపూడి ఆనందజ్యోత్స్న, మాజీ ఏఎంసీ చైర్మన్ మార్త రజినీ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు వేమా సురేష్‌బాబు, నాయకులు చింతా రవీంద్రనాథ్, కర్ల రామకృష్ణ, మార్త శ్రీనివాసరావు, ఏసుబాబు, జిక్కుల జానుబాబు, జిక్కుల నరసింహారావు, యద్దనపూడి విజయారావు, నాగరాజు, జమలయ్య, వేల్పుల శ్రీనివాసరావు, తహసీల్దార్ వి.రాజకుమారి, ఆర్‌ఐ శిరీష, మండల సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మావతి, పంచాయతీ కార్యదర్శి మీర్జావలి, వీఆర్వో శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ వెల్లంకి రామారావు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



పరిటాలలో వృద్ధుడికి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నాయకులు

రేషన్ కార్డులు మంజూరు చేయాలి

కంచికచర్ల: అర్హతే ప్రామాణికంగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు సూచించారు. మండలంలోని పరిటాల గ్రామ సచివాలయం–2లో రెవెన్యూ, గ్రామ సచివాలయం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తగా వివాహాలు చేసుకున్న వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. గ్రామంలో 71 మందికి రేషన్ కార్డులు ఇవ్వలేదని అధికారుల జాప్యం వల్లే లబ్ధిదారులకు బియ్యం కార్డులు అందలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధి కోసం రూ.55 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసేందుకు ప్రభుత్వం గ్రామ సచివాలయం వ్యవస్థను నెలకొల్పిందని ఎమ్మెల్యే చెప్పారు. తక్షణమే అర్హులను గుర్తించి రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. అనంతరం కంచికచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సర్పంచ్ వేల్పుల సునీత ఆధ్వర్యంలో దట్టంగా పెరిగిన కంపచెట్లను తొలగించే పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.

అన్ని వసతులతో టిడ్కో గృహాలు

ప్రభుత్వ విప్ ఉదయభాను



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఉదయభాను, చిన్నోడు తదితరులు

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో నిర్మించిన టిడ్కో గృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి ప్రారంభించడానికి సిద్ధం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లీడ్ బ్యాంక్ అధ్యక్షతన టిడ్కో గృహాలపై అన్ని బ్యాంకుల అధికారులు, జిల్లా టిడ్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ చిన్నోడు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కోటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే ఉదయభాను సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 3,168 టిడ్కో ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. దానిలో 300 చదరపు అడుగుల గృహాలు 1,536 ఉన్నాయని, వాటిని ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. 365 చ.అ గృహాలు 720, 430 చ.అ గృహాలు 912 ఉన్నాయని తెలిపారు. వీటిలో మొత్తంగా 288 మందికి లోన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంకా 1,344 మందికి బ్యాంకర్లు లోన్లు మంజూరు చేయాలన్నారు. సుమారు రూ 40 కోట్లు బ్యాంకర్ల నుంచి మంజూరు కావాల్సి ఉండగా రూ 8 కోట్ల వరకు మంజూరైనట్లు అధికారులు చెప్పారన్నారు. మార్చి 31 నాటికి లోన్ల ప్రక్రియ పూర్తిచేయాలని, టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తిచేసేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, గ్రీనరీ, ఎలక్ట్రిఫికేషన్, మురుగు కాల్వలు ఏర్పాటు చేస్తూ కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, మెప్మా పీడీ విశాలాక్షి, బ్యాంకర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు..



శిలాఫలకం ఆవిష్కరణలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు

జగ్గయ్యపేట అర్బన్: వ్యక్తిగత విబేధాలను పక్కన పెట్టి పార్టీలకతీతంగా పట్టణ అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుదామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పిలుపునిచ్చారు. 2021 నవంబర్ 22న ఏర్పడిన జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గ సభ్యుల శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం భవనానికి చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిల్ సభ్యుల పేర్లతో ఏర్పాటుచేసిన శిలా ఫలకాన్ని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పాలకవర్గం ఏర్పడిన ఈ ఏడాదిలో రూ 14 కోట్ల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేశామన్నారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే ఉదయభాను మార్గదర్శకంలో జగ్గయ్యపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శివ కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన అవసరం

కంచికచర్ల: క్యాన్సర్ వ్యాధిపై అవగాహన అవసరమని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు కె.మధురిమ తెలిపారు. కంచికచర్ల పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ.. ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని, అవి క్యాన్సర్‌కు దారితీస్తాయన్నారు. సైకిల్ తొక్కటం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం హైస్కూల్ నుంచి నెహ్రూబొమ్మ సెంటర్, మండల పరిషత్ కార్యాలయం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.బాలశంకరరావు, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సీహెచ్‌ఓ వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్ పి.ప్రదీప్, హెల్త్ విజిటర్ శ్రీనివాసరావు, హెచ్‌ఎం ప్రసాద్, పీడీ సింగి రాజు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: పొగాకు, గుట్కా ఉత్పత్తులకు దూరంగా ఉంటే క్యాన్సర్ వంటి వ్యాధులు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అన్నారు. ఆయుష్మాన్ భారత్, సైకిల్ ఫర్ హెల్త్‌లో భాగంగా మంగళవారం గ్రామంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన ర్యాలీ చేసి సైకిల్ తొక్కితే కలిగే ఉపయోగాలు తెలియజేశారు. వైద్యాధికారులు పి ఇందిర, సుజని మాట్లాడుతూ ధూమ, మద్యపానాలకు దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనిగండ్లపాడులో సర్పంచ్ జ్యోతి బ్రహ్మం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.



పెనుగంచిప్రోలు ర్యాలీలో వైద్యాధికారులు ఇందిర, సుజనిలతో సర్పంచ్ పద్మకుమారి

వత్సవాయి: ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని జిల్లా అదనపు వైద్యాధికారి ఎం.బాబు సూచించారు. వత్సవాయిలో వైద్యశాఖ ఆధ్వర్యాన ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా సైకిల్ ఫర్ హెల్త్ అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బాలబాలికలు, గ్రామస్తులతో కలిసి గ్రామంలో ర్యాలీ చేశారు. వైద్యాధికారులు సుష్మాప్రియదర్శిని, అర్పిద పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: క్యాన్సర్‌పై బూచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అనిల్‌కుమార్ ఆధ్వర్యాన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బలుసుపాడు, చిల్లకల్లు, మల్కాపురం, పోచంపల్లి, గౌరవరం, ధర్మవరప్పాడుతండ, బూదవాడ గ్రామాల్లో వైద్య సిబ్బంది సైకిల్ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బూతుకూరి లక్ష్మీనాగిరెడ్డి, సూర్యప్రకాష్, వైద్యాధికారి స్రవంతి పాల్గొన్నారు.

వీరులపాడు: క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతకమే అయినప్పటికీ ముందుగా గుర్తించి సరైన వైద్యం తీసుకోవటం వల్ల వ్యాధి నివారించడానికి వీలుంటుందని వైద్యురాలు దీపిక పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ వ్యాధిపై మంగళవారం ఆరోగ్య సిబ్బందితో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీహెచ్‌ఓ శివారెడ్డి, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

నందిగామ: వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పలు గ్రామాల్లో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. నందిగామ మండలం లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పెద్దవరం గ్రామంలో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ డాక్టర్ నవీన ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలోని విద్యార్థులతో కలిసి ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని రాష్ట్ర ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి ప్రారంభించారు.

చందర్లపాడు: మండల కేంద్రమైన చందర్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వైద్యురాలు విజయ శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీని జెడ్పీటీసీ సభ్యుడు మొక్కపాటి నరసింహారావు ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీ



నందిగామ: సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగులు సమయ పాలన పాటించడంతో పాటు సచివాలయానికి వచ్చిన వారితో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని కమిషనర్ డాక్టర్ జయరాం ఆదేశించారు. పట్టణ పరిధిలోని మూడో సచివాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో సచివాలయానికి వచ్చిన స్థానికులతో మాట్లాడారు. సచివాలయంలో సిబ్బంది మూమెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల జాబితాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సచివాలయానికి వచ్చే వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. సేవలందించే విషయంలో ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యంగా సచివాలయం ద్వారా అందుతున్న సేవలను సకాలంలో అందేలా చూడాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌ను ఫాలో కావాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధ దంపతులకు గాయాలు

- మద్యం మత్తులో వాహనం నడిపిన బీజేపీ నాయకుడు
- బాధితులు నందిగామ వాసులు

తాడేపల్లిరూరల్: మద్యం మత్తులో బీజేపీ నాయకుడు అశ్రద్ధగా, అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ప్రమాదంలో వృద్ధ దంపతులు గాయపడ్డారు. సేకరించిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన వృద్ధ దంపతులు అత్తి మంగమ్మ, మల్లయ్యలు తమ ద్విచక్ర వాహనంపై మంగళగిరి ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో నందిగామ వెళుతున్నారు. ఈ సమయంలో నులకపేట వద్దకు రాగానే మద్యం తాగిన మత్తులో బీజేపీ కాకుమాను భాగ్యేశ్వరరావు తన ద్విచక్రవాహనంతో వెనుక నుంచి ఢీ కొట్టడంతో వృద్ధ దంపతులు రోడ్డుపై పడ్డారు. ప్రమాదంలో మంగమ్మ తలకు దెబ్బ తగిలి అస్వస్థతకు గురైంది. గాయపడిన మంగమ్మను, మల్లయ్యలను 108 వాహనంలో స్థానికులు వైద్య నిమిత్తం విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

ఈ – క్రాప్ నమోదు తప్పనిసరి

నందిగామ: ఈ – క్రాప్ నమోదులో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయ జాయింట్ డైరెక్టర్ పి.పద్మజ సూచించారు. ఈ క్రాప్ నమోదుకు సంబంధించి మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని కొండూరు పరిసర ప్రాంతాల్లో పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ – క్రాప్ నమోదు వివరాలు, సంబంధిత అంశాలకు సంబంధించి రైతులతో మాట్లాడారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు తప్పనిసరిగా సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. గ్రామాల్లోని ఆర్బీకేల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ – క్రాప్‌కు సంబంధించి సూపర్ చెక్‌లో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని చెప్పారు. ఏడీఏ రమణమూర్తి, ఏఓ ఖాసిం, ఏటిపట్టు గ్రామాల పార్టీ కన్వీనర్ దేవినేని రామారావు, ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న అధికారులు

ఈ – క్రాప్‌తో పంటల బీమా

చౌటపల్లి(వీరులపాడు): రైతులు సాగు చేస్తున్న పంటలకు ఈ – క్రాప్ నమోదు చేయించటం వల్ల ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో పంటల బీమా వర్తిస్తుందని వ్యవసాయ శాఖ జేడీఏ పద్మజ పేర్కొన్నారు. మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఈ క్రాప్ నమోదు చేసిన పంటల వ్యవసాయ భూములను రైతులతో కలిసి మంగళవారం ఆమె పరిశీలించారు. మండలంలో రబీ సీజన్‌లో మూడు వేల ఎకరాలకు ఈ – క్రాప్ నమోదు చేశారన్నారు. సర్పంచ్ పల్లెపోగు పుల్లయ్య, ఉప సర్పంచ్ కోట సంగయ్య, పీఏసీఎస్ చైర్మన్ కోట రామారావు, ఏడీఏ రమణమూర్తి, ఏఓ జోగేంద్ర ప్రసాద్, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికే చెట్లను తొలగించాం

నందిగామ: పట్టణంలోని పలు రహదారులు అభివృద్ధి చేయనున్న క్రమంలో అడ్డుగా ఉన్న చెట్లను తొలగించామని నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్డుగా ఉన్న చెట్లను తొలగించేందుకు అటవీ శాఖ అధికారుల అనుమతులు తీసుకున్నామన్నారు. రహదారుల నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆయా రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటుతామని చెప్పారు.

నేటి నుంచి ముక్త్యేశ్వరుని కల్యాణోత్సవాలు

ముక్త్యాల(జగ్గయ్యపేట): గ్రామంలోని భవానీ ముక్త్యేశ్వర స్వామి మహాశివరాత్రి కల్యాణోత్సవాలు ఈ నెల 15 నుంచి 23 వరకు జరుగుతాయని ఈవో నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15న కృష్ణానది ఒడ్డునున్న ముక్త్యేశ్వర స్వామి ఆలయంలో సంప్రోక్షణ, స్వామి వారిని పెండ్లి కుమారుని చేయడం, 20వ తేదీ వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయని పేర్కొన్నారు. 21 నుంచి 23 వరకు పవళింపు సేవ జరుగుతుందని పేర్కొన్నారు.